ప్రజాశక్తి

గురువారం 16, ఫిబ్రవరి 2023 | 5 | అనంతపురం

యోగా మాస్టరు రాఘవేంద్ర రాజును సన్మానిస్తున్న పోలీస్ సిబ్బంది

ఒత్తిడి తగ్గించేందుకే యోగా

ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

పోలీస్ సిబ్బంది తమ విధి నిర్వహణలో ఎంతో ఒత్తిడికి గురవుతుంటారని, దానిని తగ్గించడానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ సింగ్ పేర్కొన్నారు. ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లాలోని పిఎస్ఒ (పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్)లు, స్పెషల్ పార్టీ సిబ్బందికి యోగా, మెడిటేషన్ మాస్టర్ రాఘవేంద్ర రాజు ఆధ్వర్యంలో ట్రెస్ మేనేజ్‌మెంట్ ఒక రోజు అవగాహన శిక్షణ కార్యక్రమం బుధవారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. పోలీసులు విధులు నిర్వహిస్తున్న సమయంలో పొందే ఒత్తిడిని తగ్గించుకునే మార్గాలు, ఒత్తిడి వల్ల వచ్చే సమస్యలు, పరిణామాల గురించి ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా తెలుసుకుంటారన్నారు. ఒత్తిడి తగ్గించుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యల గురించి ఈ కార్యక్రమం ద్వారా అవగహన వస్తుందని తెలియజేశారు. అనంతరం యోగా మాస్టర్ రాఘవేంద్ర రాజు మాట్లాడుతూ.. పోలీసు విధులు ఎంతో కష్టతరమైనవని అన్నారు. నిరంతరం నూతన సవాళ్లు ఎదురవుతూ ఉంటాయన్నారు. విధుల్లో నిరంతరం ఎదురయ్యే సవాళ్లను, ఒత్తిడిని తగ్గించుకుంటూ మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలన్నారు. లేనిపక్షంలో దాని పరిణామాలు మనిషిపై తీవ్రంగా ఉంటాయన్నారు. ఒత్తిడి వల్ల ఎదురయ్యే అనారోగ్య సమస్యలు, మొదలైన వాటి గురించి తెలియజేశారు. మానసిక ఒత్తిడిని ఎలా తగ్గించుకోవాలి, అందుకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సిబ్బందికి తెలియజేశారు. సిబ్బంది అడిగిన ప్రశ్నలకి సమాధానాలు తెలిపి వారి అనుమానాలను నివృత్తి చేశారు. అనంతరం జిల్లా అదనపు ఎస్పీ కెవి.రామకృష్ణ ప్రసాద్, ఎఆర్ డీఎస్పీ విజయ్‌కుమార్ యోగా మాస్టర్ రాఘవేంద్ర రాజును సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్యూరిటీ వింగ్ ఆర్ఐ నారాయణ, పిఎస్ఒలు, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రయివేటీకరణ దిశగా ఆర్టీసీ బస్టాండ్లు..?

ప్రయాణికుల సౌకర్యార్థం నడుస్తున్న పలు ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రభుత్వం ప్రయివేటు పరం చేసింది. ప్రస్తుతం రోడ్డు రవాణా సంస్థకు చెందిన ఆస్తులను కూడా ప్రయివేటు పరం చేసేందుకు ప్రయత్నిస్తోంది. లాభాల బాటలో నడుస్తున్న గుత్తి ఆర్టీసీ బస్టాండ్‌ను అభివృద్ధి చేయాల్సింది పోయి.. అందుకు భిన్నంగా ప్రయివేటు వ్యక్తులకు అప్పగించేందుకు ప్రభుత్వం పూనుకోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విషయం తెలుసుకున్న లీజుదారులు అయోమయంలో పడ్డారు. తమకు అన్యాయం జరుగుతుందని వాపోతున్నారు.

గుత్తి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు

రోడ్డున పడనున్న లీజుదారుల కుటుంబాలు

ప్రభుత్వమే ఆర్టీసీ బస్టాండ్లను అభివృద్ధి పరచాలని డిమాండ్

ప్రజాశక్తి-గుత్తి

రాష్ట్రవ్యాప్తంగా 40 ఆర్టీసీ బస్టాండు లను ప్రభుత్వం ప్రభుత్వం ప్రయివేటు వ్యక్తులకు అప్పగించేందుకు చర్యలు ప్రారంభించింది. అనంతపురం జిల్లాలో తాడిపత్రి, గుత్తి, కదిరి ఆర్టీసీ బస్టాండు లను ప్రయివేటు వ్యక్తులకు అప్పజెప్పేందుకు శ్రీకారంచుడుతోంది. అందులో భాగంగా గుత్తి ఆర్టీసీ డిపో కార్యాలయంలో బస్టాండు ఆవరణంలోని వాణిజ్య దుకాణదారులు, స్థలం లీజుదారులు, బిల్డర్లతో ఏపీఎస్ ఆర్టీసీ అనంతపురం రీజినల్ మేనేజర్ సుమంత్ ఆర్.ఆంథోనీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సురేంద్రబాబు, గుత్తి డిపో మేనేజర్ నారాయణస్వామి లు మంగళవారం సమావేశం నిర్వహించారు. బస్టాండును ప్రయివేటు వ్యక్తులకు అప్పజెప్పడంపై సమావేశంలో పలువురు అభ్యంతరం వ్యక్తం చేశారు. తమకు అన్యాయం జరుగుతుందని లీజుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

లీజుకివ్వడం ఎంతవరకు సమంజసం..

1976 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం గుత్తిలో ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండు ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించింది. రూ.లక్షలు వెచ్చించి బస్టాండ్ భవనాన్ని నిర్మించారు. 2.99 ఎకరాల విస్తీర్ణంలో బస్టాండు ఉంది. ఇక్కడ 75 వాణిజ్య దుకాణాలు ఉన్నాయి. బస్టాండ్ ఆవరణలోని స్థలాలను కూడా లీజుకు ఇచ్చారు. దుకాణాలు, స్థలాలకు సంబంధించి ఒక్కొక్కరు రూ.4 వేలు నుంచి రూ.80 వేలు వరకు అద్దెలు చెల్లిస్తున్నారు. ప్రతి నెలా ఏపీఎస్ ఆర్టీసీకి గుత్తి బస్టాండ్ వాణిజ్య దుకాణాదారులు, లీజుదారుల నుంచి అద్దెల రూపంలో రూ.7.22 లక్షల ఆదాయం చేకూరుతోంది. అయితే శిథిలమైన బస్టాండ్ భవనం ధ్వంసం చేసి నూతన భవనాన్ని ప్రభుత్వం నిర్మించాల్సి ఉంది. కానీ ఆదిశగా చర్యలు చేపట్టలేదు. ఏకంగా ప్రయివేటు వ్యక్తులకు 33 ఏళ్ల లీజుకు ఆర్టీసీ బస్టాండ్‌ను అప్పగించేందుకు ప్రభుత్వం నిర్ణయించడం ఎంతవరకు సమంజసమని లీజుదారులు ప్రశ్నిస్తున్నారు.

అయోమయంలో లీజుదారులు..

ఆర్టీసీ బస్టాండుల అభివృద్ధిలో భాగంగా ప్రయివేట్, పబ్లిక్, ప్రాపర్టీ మోడల్ కింద బస్టాండ్ భవనం, కార్యాలయ గదులు, వాణిజ్య దుకాణ సముదాయాలను సివిల్ ఇంజినీరింగ్ శాఖ ద్వారా ప్రయివేటు వ్యక్తులే నిర్మిస్తారని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుత స్థలం లీజుదారులు టెండర్ల ద్వారా లీజు దక్కించుకున్నారు. ఏడు నెలల అద్దెలు ముందస్తుగా చెల్లించారు. ఐదేళ్ల అనంతరం మరో రెండు సంవత్సరాలు రెన్యువల్ లీజు చేసుకునే విధంగా ఆర్టీసీ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ప్రస్తుతం గుత్తి ఆర్టీసీ బస్టాండును ప్రయివేటు వ్యక్తులకు అప్పగించనున్నారు. దీంతో అప్పులు చేసి, రూ.లక్షలు వెచ్చించి భవనాలు నిర్మించుకుని వ్యాపారాలు చేస్తూ జీవనం కొనసాగిస్తున్న లీజుదారులు పరిస్థితి అయోమయంలో పడింది. ప్రయివేటు వ్యక్తులకు అప్పగిస్తే వారు మొత్తం దుకాణాలను ధ్వంసం చేస్తారు. లీజుదారుల కుటుంబాలు రోడ్డున పడతాయి. అప్పుడు ఆర్టీసీ సంస్థను కాదని ప్రయివేటు వ్యక్తులను లీజుదారులు ఆశ్రయించాల్సి ఉంటుంది. వారు చెప్పిందే వేదంగా లీజుదారులు నడవాల్సి ఉంటుంది. ప్రయివేటు వ్యక్తులు లక్షలాది రూపాయలు అడ్వాన్సు రూపంలో చెల్లించాలని, వేలాది రూపాయలు అద్దెలు ఇవ్వాలని హుకుం జారీ చేస్తే తాము వ్యాపారాలు ఎలా కొనసాగించేదని లీజుదారులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గుత్తి ఆర్టీసీ బస్టాండును అభివృద్ధి చేయాలని పలువురు కోరుతున్నారు. ప్రయివేటు వ్యక్తులకు అప్పగిస్తే ప్రస్తుత లీజుదారుల కుటుంబాలు రోడ్డున పడతాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రయివేటుకు అప్పగించడం అన్యాయం..

టెండర్ ద్వారా స్థలాన్ని లీజు తీసుకుని ఏడు నెలల అద్దె ముందస్తుగా చెల్లించి రూ.6.50 లక్షల వ్యయంతో భవనాన్ని నిర్మించుకున్నాను. సంస్థకు ప్రతి నెలా 18 శాతం జీఎస్టీని కలుపుకుని సక్రమంగా అద్దె చెల్లిస్తూ వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాను. ప్రస్తుతం ప్రయివేటు వ్యక్తులకు లీజుకు ఇస్తే తమకు అన్యాయం జరుగుతుంది. ప్రభుత్వమే బస్టాండ్‌ను అభివృద్ధి చేయాలి – **మహబూబ్ బాషా (టిప్పు), ఆర్టీసీ స్థలం లీజుదారుడు, గుత్తి**

ప్రభుత్వ మార్గదర్శకాలు మాత్రమే..

ప్రభుత్వ మార్గదర్శకాలలో భాగంగా గుత్తి ఆర్టీసీ బస్టాండును అభివృద్ధి చేసేందుకు లీజుదారులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించాం. ప్రజాభిప్రాయాలను సేకరించాం. నివేదికను ప్రభుత్వానికి పంపుతాం. గుత్తి బస్టాండును ప్రయివేటు వ్యక్తులకు లీజుకు ఇచ్చేందుకు ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదు.

- నారాయణస్వామి, ఏపీఎస్ ఆర్టీసీ ఇన్‌ఛార్జి డిపో మేనేజర్, గుత్తి.

ఆసుపత్రిలో రహస్య కెమెరా ఏర్పాటు

దోషులను శిక్షించాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్

ప్రజాశక్తి- అనంపురం కలెక్టరేట్

యాడికి మండలం, రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రహస్య కెమెరాలు ఏర్పాటు చేసిన ఘటనపై సిఐటియు జిల్లా కమిటి తీవ్రంగా ఖండించింది. ఆరోగ్య కేంద్రంలో మహిళా సిబ్బంది దుస్తులు మార్చుకునే గదిలో రహస్యంగా సెల్‌ఫోన్ పెట్టి చిత్రీకరించిన దోషులను కఠినంగా శిక్షించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.నాగమణి, ఎస్.నాగేంద్రకుమార్ బుధవారం సంయుక్తంగా ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పిహెచ్‌సి సెంటర్‌లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న నరేందర్‌రెడ్డి ప్రధాన సూత్రధారిగా సిఐటియు నాయకత్వం ప్రాథమిక విచారణలో తేలిసిందన్నారు. ఆశా, ఏఎన్‌ఎంలు రహస్య కెమెరాని గుర్తించి వైద్యులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. మహిళా సిబ్బంది డ్రెస్సింగ్ రూంలో నరేంద్రరెడ్డి ఒక అట్టపెట్టెకు రంధ్రం చేసి అందులో సెల్‌ఫోన్‌ను అమర్చి వీడియో ఆన్ చేశారని తెలిపారు. ఎఎన్‌ఎంలు, ఆశలు దుస్తులు మార్చుకునే సమయంలో దీన్ని గుర్తించారని, ఆ ఫోన్ తీసుకొచ్చి వైద్యులకు అందజేశారని తెలిపారు. సెల్‌ఫోన్‌లో చిత్రీకరించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ 40 మంది ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు వినతిపత్రం అందజేసినా ఇప్పటి వరకు అధికారులు ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడం శోచనీయంగా ఉందన్నారు. ఆసుపత్రిలో పని చేసే వైద్యులు, హెల్త్ సూపర్‌వైజర్, పిహెచ్‌ఎన్‌లు నరేంద్రరెడ్డిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే అతడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గెలుపోటములను సమానంగా తీసుకోవాలి : ఎంపిపి

ఉరవకొండ : క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని విడపనకల్లు ఎంపిపి కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం విడపనకల్ మండల కేంద్రంలో నిర్వహించిన విడపనకల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ఎంపిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు దేశాయి సిద్ధార్థ సహకారంతో క్రికెట్ పోటీలు నిర్వహించడం శుభ పరిణామమన్నారు. క్రీడల ద్వారా స్నేహ సంబంధాలు మెరుగు పరుచుకోవచ్చున్నారు. అయితే పోటీలు జరిగే రోజుల్లో ఎలాంటి సమస్యలు వాటిల్లకుండా జాగ్రత్త వహించాలని నిర్వాహకులకు సూచించారు. టోర్నీలో 62 టీములు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు శీను, కిరీటి తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, సర్పంచి జయసింహా, పాఠశాల పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ గిరిబాబు, వైసిపి రాష్ట్ర నాయకులు కరణం భీమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టాస్ వేసి క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపిపి పుష్పావతి

ప్రజా గొంతుకలైన పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలి

మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబులు

ప్రజాశక్తి-ఉరవకొండ

బడుగు, బలహీన వర్గాలు, ప్రజా గొంతుకులైన పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ పిలుపునిచ్చారు. పశ్చిమ రాయసీమ పట్టభద్రుల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగరాజు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కత్తి నరసింహారెడ్డికి మద్దతుగా సిపిఎం మండల కన్వీనర్ మధుసూదన్, కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డితో బుధవారం పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా తహశీల్దార్, ఎంపిడిఓ, హౌసింగ్, హౌసింగ్, అగ్రికల్చర్, ట్రెజరీ, సబ్ రిజిస్ట్రార్, ఉపాధి హామీ, ఐసిడిఎస్ తదితర ప్రభుత్వ కార్యాలయాలతోపాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల, హైస్కూల్, ప్రయివేట్ పాఠశాలల్లో పర్యటించి పిడిఎఫ్ అభ్యర్థులకు ప్రథమ ప్రాధాన్యత ఓటును వేయాలని అభ్యర్థించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రజాసేవ చేయడానికి తమ ఉద్యోగాలను సహితం వదిలేసి ముందుకొచ్చిన మంచి వ్యక్తులు పోతుల నాగరాజు, కత్తి నరసింహారెడ్డి అన్నారు. అలాంటి వారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిస్తే అన్నివర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం పాటుపడతారన్నారు. ప్రస్తుతం అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు, నిరుద్యోగులను ప్రలోభాలకు గురి చేసే విధంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని తమ అభ్యర్థులను గెలిపించుకునేందుకు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్య విలువలను పక్కనపెట్టి ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న ప్రభుత్వం మెడలు వంచే విధంగా ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. అలాగే ఈనెల 22వ తేదీన అనంతపురంలో జరిగే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్‌కు భారీఎత్తున ప్రజా సంఘాల నాయకులు. కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఓటర్లను అభ్యర్థిస్తున్న సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబులు, నాయకులు

గుంతకల్లు : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబులు, వత్తిదారుల జిల్లా నాయకులు బి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని ప్రయివేటు, ప్రభుత్వ కళాశాలల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబులు మాట్లాడుతూ ఉపాధ్యాయ, నిరుద్యోగ ప్రజా సమస్యలపై చట్టసభల్లో గొంతు వినిపించాలంటే పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పౌరుల సంఘం నాయకులు మారుతీప్రసాద్, డివైఎఫ్ఐ నాయకులు చరణ్, ఆవాజ్ నాయకులు అబ్దుల్లా, ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకీ, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, నాయకులు

ఎస్ఐ ఉద్యోగాల ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు

ప్రజాశక్తి-అనంతపురం

ఎస్పీ ఫక్కీరప్ప కాగినెల్లి ఆదేశాల మేరకు ఈనెల 19న నిర్వహించనున్న ఎస్ఐ ఉద్యోగాల ప్రిలిమినరీ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహించాలని అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం సబ్ డివిజనల్ పోలీసు కార్యాలయంలో డీఎస్పీలు, సిఐలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని విభాగాల సమన్వయంతో ఎస్ఐ అభ్యర్థులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పరీక్ష కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద తప్పక సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులు కూడా నిర్ణీత సమయంలోగా హాజరుకావాలని కోరారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, ఇతర డిజిటల్ పరికరాలు అనుమతించమన్నారు. ప్రతి సెంటర్‌లో పోలీసు సిబ్బందితో పాటు ఫ్లైయింగ్ స్క్వాడ్స్ ద్వారా పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు. ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈసమావేశంలో అనంతపురం డీఎస్పీ జి.ప్రసాదరెడ్డి, ఎ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, పలువురు సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు

9 గంటల నాణ్యమైన విద్యుత్ అందించాలి

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయ చౌదరి

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

వ్యవసాయానికి 9 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉన్నం హనుమంతరాయచౌదరి డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం స్థానిక విద్యుత్ కార్యాలయంలో నిర్వహించిన విద్యుత్ లోక్ అదాలత్‌లో అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి రాకముందే నియోజకవర్గంలో విద్యుత్ కోతలు అధికమయ్యాయన్నారు. ముఖ్యంగా రైతులకు పగటి పూట 9 గంటలు నాణ్యమైన విద్యుత్‌ను అందజేస్తామని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం ఇప్పుడు కనీసం 7 గంటలు కూడా ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. అర్ధరాత్రి కరెంట్ ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి అన్నారు. అలాగే ట్రాన్స్‌ఫార్మర్లు, వైర్లు, స్తంబాలు ఇచ్చేందుకు రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. కుందుర్పి మండలంలో 11 కేవీ విద్యుత్ లైన్లు మారుస్తామని చెప్పిన అధికారులు ఇప్పటికీ మార్చకపోవడం బాధాకరమన్నారు. వెంటనే ఆయా సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉన్నం మారుతీచౌదరి, ఆర్‌జి శివశంకర్, గడ్డం రామాంజినేయులు, దాసరి గోపీ, మల్లికార్జునచౌదరి, తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న ఉన్నం హనుమంతరాయచౌదరి, రైతులు

అర్హులందరికీ పథకాలు అందజేయాలి

అనంతపురం : వ్యవసాయ శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన రైతులందరికీ అందిచేందుకు చర్యలు తీసుకోవాలని అనంతపురం అగ్రికల్చర్ అధికారి వైవిఎస్ ప్రసాద్ సూచించారు. బుధవారం స్థానిక వ్యవసాయ అధికారి కార్యాలయంలో గ్రామస్థాయిలో సిహెచ్‌సి గోపులు ఏర్పాటు, నిర్వహణ, వ్యవసాయ శాఖ పథకాల అమలుపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఏర్పాటు చేసిన రైతుభరోసా కేంద్రంలో రైతులకు వేగవంతంగా సేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం కందుకూరు గ్రామ సిహెచ్‌సి గ్రూపు కన్వనర్‌గా కందుకూరు గ్రామ రైతు పి.చిన్నవెంకటప్ప, కో కన్వీనర్‌గా ఎం.చంద్రశేఖర్‌రెడ్డిని ఎంపిక చేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మురళీకృష్ణ, ప్రసాద్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున అనంతపురం ఎఒ వైవిఎస్ ప్రసాద్

గ్రంథాలయం తనిఖీ

గుత్తి : పట్టణంలోని గ్రంథాలయాన్ని రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ డైరెక్టర్ ఎంఆర్. ప్రసన్నకుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా రికార్డులతోపాటు గ్రంథాలయ భవన పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్య, విజ్ఞానం ఒకటే మనిషికి ఆయుధం అన్నారు. గ్రంథాలయాలతో విజ్ఞాన సముపార్జన సంపాదించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శాఖా గ్రంథాలయాధికారి హెచ్.రామాంజనేయులు, సిబ్బంది సిద్ధార్థ సాయి, రాఘవ, జయరాములు, పాఠకులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ డైరెక్టర్ ఎంఆర్. ప్రసన్నకుమార్

సైనిక దినోత్సవ పెయింటింగ్ పోటీలకు నార్పల విద్యార్థి

నార్పల : జాతీయ సైన్స్ దినోత్సవ పెయింటింగ్ పోటీలకు మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలోని 9వ తరగతి చదువుతున్న ఆర్.అర్మసాదియా ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సంగీతకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

In the Court of the MACT Prl. District Judge: Ananthapuramu
M.V.O.P.No.145/2022
Between:
Muthineni Chandrakala and others ...Petitioners
And
Gudivendla Srinivasulu and others ...Respondants

Notice to Respondant No:3
R3: Raj Bansh Singh S/o Pram Singh Driver, Resident of Suvara Village, Pehleja Post, Rohthash, District, Bihar State (Driver of Lorry bearing No.AP-28-TC-1773)

ఇందుమూలముగా ప్రతివాదికి తెలియచేయడమేమనగా వాదులు మీపై నష్టపరిహారము కోరుతూ పై కోర్టు నందు దావా దాఖలు చేసి ఉండగా కోర్టువారు మీ హాజరుకు గాను ఈ కేసును 2023 సంవత్సరం మార్చి, 1వ తేదికి వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆ రోజున ఉ॥10.30 గం॥లకు పై కోర్టు ఎదుట స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ హాజరై మీ అభ్యంతరాలు దాఖలు చేసుకోని యెడల మీ పరోక్షమున కేసును తీర్మానించబడును.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
జి.శ్రీకాంత్, అడ్వకేటు
అనంతపురం.

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL
(THE JUDGE FAMILY COURT CU VIIth ADDL. DIST. JUDGE ANANTHAPURAMU)
M.V.O.P.No.264/2022
Between:
B.Manideep, Minor Rep.by N.F.G. Mother. B.Krishna Veni. ...Petitioner
AND
1.M.Varalakshmi
2.The Bharathi AXA Gen, ins, company ltd, Vijayawada.
3.K.Prasanth sai. ...Respondents
To
R-3 K.Prasanth Sai S/o K.Sivaramakrishna driver of the crime vehicle Car bearing No.AP-39-HK-7295 residing at D.No.11-1-304, 3rd Cross, Aravindanagar, Anantapuramu Town. Whereas the above named petitioner has/have made an application to this court for grant of compensation against you, You are hereby wanted to appear in the court in person or bya pleader duly instructed on the **27th DAY OF FEBRUARY, 2023** at 10.30 A.M in the forenoon to show cause against the application, failing which they said application will heard and determined exparte.
(Sri D.V. Vali)
Advocate for petitioner
Cell:9550615141.

In the Court of the Prl. Junior Civil Judge: Ananthapuramu
O.S.No.1544/2019
Between:
K.Ramesh ...Plaintiff
And
J.Sri Kumari ...Defendant

Notice to Defendant
To,
J.Srikumari W/o J.Srinivasulu, Hostel Warden, H.No.17/996, Vinayaka Nagar, Old Town, Anantapuramu City.

పైన నెంబరు కేసులో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము 27-02-2023వ తేదిన ఉ॥10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
ఎ.రాఘవేంద్ర, అడ్వకేటు
అనంతపురం, సెల్: 9440181500.

In the Court of the Ist Addl. Junior Civil Judge: Ananthapuramu
E.P.315/2021 in O.S.No.991/2016
Between:
S.Sreeram Reddy ...Decree Holder
And
G.Veerayya @ Veeranna ...Judgement Debtor

Notice to J.Dr
To,
G.Veerayya @ Veeranna S/o Narasimhulu, Tailor, Residing at D.No.12-4-380, Obuladeva Nagar, Anantapuramu.

పైన నెంబరు కేసులో J.Dr అయిన మీ హాజరు నిమిత్తము 28-02-2023వ తేదిన ఉ॥10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
సి.గఫూర్, అడ్వకేటు
అనంతపురం, సెల్: 9440944670.

In the Court of the Hon'ble Prl. Sessions Judge: Ananthapuramu
T.Cr.M.P.20/2022
Between:
G.Sreenivasulu Naidu ...Petitioner
And
R.Mahalakshmi and another ...Respondants

Notice 1st Respondant
To,
Smt. R.Mahalakshmi W/o R.Ramanjaneyulu, D.No.28-2-32-1, 1st Cross, Venkateswara Nagar, Anantapuramu City.

పై అర్జీలో మీకు నోటీసులు అన్నిసార్లు పంపించినను అది మీకు చేరలేదు. కావున మీరు 27-02-2023వ తేదిన ఉ॥10.30 గం॥లకు పై కోర్టు నందు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. అట్లు హాజరుకాని యెడల పై అర్జీని మీకు పరోక్షముగా తీర్మానించెదరని తెలుపడమైనది.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
ఎ.వి.శివారెడ్డి, అడ్వకేటు
అనంతపురం.

సమస్యలు పరిష్కరించకపోతే సమావేశాలను బహిష్కరిస్తాం

మండల సమావేశంలో సభ్యుల హెచ్చరిక

ప్రజాశక్తి-గుత్తి

గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో సమావేశాలను బహిష్కరిస్తామని పలువురు సభ్యులు హెచ్చరించారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి గాండ్లపాటి విశాలాక్షి అధ్యక్షతన మండల సర్వ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు పలు సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా కరిడికొండ గ్రామంలో ఈ ఏడాది కురిసిన వర్షాలకు కూలిన ఇళ్ల స్థానంలో పక్కాగృహాలు నిర్మించాలని మండల కోఆప్షన్ సభ్యుడు కాశీం కోరారు. ఉబిచెర్లలో 80 మందికి ఇంటి పట్టాలు ఉన్నాయని, పక్క గహాల మంజూరు చేయాలని సర్పంచి చిదంబరి తెలిపారు. చెర్లోపల్లి, గుంతకల్లు మండలం గొల్లలదొడ్డి, వైటి చెరువు గ్రామాలకు సంబంధించి బస్సు స్టేజి వద్ద బస్సులను నిలపాలని సర్పంచి ఎ.వెంకటేష్ డిమాండ్ చేశారు. తమ గ్రామాల విద్యార్థుల కోసం నాలుగు సముద్రం రూటులో ఆర్టీసీ బస్సును నడపాలని ఎంపీటీసీ చిన్న వీరన్న గౌడ్ కోరారు. గతంలో గ్రామాల్లోని సమస్యలను తెలిపిన పరిష్కారం కాలేదని సర్పంచి కె రమేష్‌నాయుడు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. సమస్యలు పరిష్కారం కానీ సమావేశాలకు ఎందుకు రావాలని ప్రశ్నించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉందని ఏప్రిల్ నెలలో ప్రత్యేక సమావేశం నిర్వహించి డివిజన్ మండల స్థాయి అధికారుల ద్వారా సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు చేపడతామని ఎంపిడిఒ చిట్రా శ్రీనివాసులు తెలిపారు. అలాగే భూ రీసర్వేకు ప్రజలు సహకరించాలని తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా కోరారు. పర్యాటక శాఖ జిల్లా అధికారి నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోని ఎంతో చరిత్ర ఉన్న గుత్తి కోటను అభివృద్ధి చేసేందుకు అధికారులు సభ్యులు సహకారం అందించాలన్నారు. గుత్తి కోటకు రోప్‌వే, మెటికలు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపామన్నారు. పర్యాటకుల సౌకర్యార్థం హటల్ (రీసార్ట్) నిర్మాణం కోసం రెండెకరాల స్థలం కేటాయించాలనికోరారు. సిఐ ఎం. వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉండడంతో సభలు, సమావేశాలు, ర్యాలీలో నిర్వహించాలంటే తమ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు ఎస్.తిరుపాలమ్మ, నాగేశ్వరమ్మ, ఎంఇఒ రవినాయక్, ఎఒ ముస్తాక్‌అహ్మద్, ట్రాన్స్‌కో ఎఇ శ్రీకుమార్, పిఆర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇలు దివ్యప్రకాష్, మంజునాథ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : సర్పంచులుగా ఎన్నికైన నాటి నుంచి నేటి వరకు చేసిన పాత పనులకే బిల్లులు మంజూరు చేయకపోతే కొత్త పనులతోపాటు, అసంపూర్తిగా ఉన్న పనులు ఎలా పూర్తి చేస్తామని పలువురు సర్పంచులు వాపోయారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి హేమలత అధ్యక్షత మండల సమావేశం నిర్వహించారు. తొలుత వ్యవసాయాధికారి వెంకటేశ్వరప్రసాద్ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వ పథకాలకు అర్హత సాధించాలంటే ఇకెవైసి చేయించాలని అధికారులకు సూచించారు. అనంతరం మండలవ్యాప్తంగా 17 గ్రామ పంచాయతీలకు దాదాపు రూ.66 లక్షల బిల్లులు రావాల్సి ఉందని, ఇలా అయితే అసంపూర్తిగా ఉన్న పనులతోపాటు కొత్తగా మంజూరైన పనులను ఎలా చేస్తామని పంపనూరు సర్పంచి ఎర్రిస్వామి, ఒడ్డుపల్లి పంచాయతీ సర్పంచి లక్ష్మీనారాయణరెడ్డి, పడమటి యాలేరు సర్పంచి ఆరోగ్యంరెడ్డి వాపోయారు. తర్వాత మండల విద్యాశాఖ అధికారి నర్సింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన విద్యార్థుల ల్యాప్‌టాప్‌లను పూర్తిస్థాయిలో పంపిణీ చేశామన్నారు. అలాగే పలు విద్యా పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. గ్రామీణ నీటి పారుదల శాఖ అధికారి హరికుమార్ మాట్లాడుతూ జల జీవన్ మిషన్ కింద 16 పనులు చేపట్టామని, కొన్ని గ్రామపంచాయతీలో డ్రెయినేజ్ కాలువలకు నిధులు కూడా మంజూరయ్యాయని తెలిపారు. అలాగే వివిధ పనులపై వివిధ శాఖల అధికారులు వివరించారు. అనంతరం ప్రత్యేకాధికారి స్పందిస్తూ పంపునూరు గ్రామం ప్రధాన రహదారిలో ఉన్నందున పనులు అసంపూర్తిగా ఉండకూడదని పెండింగ్‌లో ఉన్న బిల్లులు సకాలంలో మంజూరయ్యేందుకు జిల్లా స్థాయి అధికారులతో మాట్లాడి త్వరగా మంజూరయ్యేందుకు కృషి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ దయాకర్, విద్యుత్ శాఖ, ఉద్యానవన శాఖ, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

మండల మీట్‌లో పాల్గొన్న నాయకులు, అధికారులు

రైతులతో పంట నమోదు చేయించండి

గార్లదిన్నె : రబీలో పంటలు సాగు చేసిన రైతులందరితో పంటల నమోదు చేయించాలని గుంటూరు వ్యవసాయ కేంద్రం నుంచి వచ్చిన ప్రత్యేకాధికారి మద్దిలేటి సూచించారు. ఈమేరకు స్థానిక ఎడిఎ వెంకటరాముడు, ఎంఎఒ సోమశేఖర్‌తో కలిసి బుధవారం మండల పరిధిలోని కృష్ణాపురం, కమలాపురం గ్రామాల్లో చేపట్టిన ఈక్రాప్ బుకింగ్‌ను తనిఖీ చేశారు. ఈ కార్యక్ర మంలో మండల వ్యవసాయ అధికారి పి.సోమశేఖ ర్, విహెచ్ఎ ఆమని, ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.

యోగాసన క్యాలెండర్లు ఆవిష్కరణ

గుత్తి : స్థానిక ఎంఇఒ కార్యాలయంలో మండల విద్యాధికారి బి.రవినాయక్ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ చిల్డ్రన్స్ యోగాసన క్యాలెండర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆర్‌కె యోగా కేంద్రం నిర్వాహకులు రామకృష్ణారావు, కృష్ణ మాట్లాడుతూ బెంగళూరులోని సరళ యోగావేదిక ఆధ్వర్యంలో అంతర్జాతీయ చిల్డ్రన్స్ యోగాసనా క్యాలెండర్లను ముద్రించారన్నారు. ఇందులో 18 దేశాలు చెందిన విద్యార్థులు పోటీ పడగా గుత్తిలోని ఆర్‌కె యోగా కేంద్రం విద్యార్థులు ఖ్యాతిరెడ్డి, ప్రవీణ్‌ప్రసాద్ ఎంపికైనట్లు తెలిపారు.

ఆర్డీటీ ఇళ్ల నిర్మాణానికి పట్టాలివ్వాలని వినతి

ఉరవకొండ : ఆర్డీటీ ఇళ్ల నిర్మాణానికి పట్టాలు మంజూరు చేయాలని విడపనకల్ తహశీల్దార్ బ్రహ్మయ్యకు పలువురు లబ్ధిదారులు విన్నవించారు. బుధవారం విడపనకల్ మండల పరిధిలోని చీకులగురికి గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీవాసులు దాదాపు 19 మంది లబ్ధిదారులు తహశీల్దార్‌ను కలిసి విన్నవించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ వన్నప్ప, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ గోవిందరెడ్డి, వైసిపి రాష్ట్ర నాయకులు భీమ్‌రెడ్డి, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ గిరిబాబు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించండి

డిహీరేహాల్ : ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కార్యాలయంలో తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నిక ముందు జగన్ ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ రద్దు చసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, పెండింగ్‌లో ఉన్న డిఎలను వెంటనే చెల్లించాలని, ప్రతినెలా 1న జీతాలు చెల్లించాలని, బోధనేతర పనుల నుంచి విముక్తి కల్పించాలని, 3, 4, 5 తరగతులలో విలీనం రద్దు చేయాలని, ఉపాధ్యాయులను మానసిక క్షోభకు గురి చేసే విధానాన్ని విడనాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాఫర్, దేవరాజు నాయక్, తిప్పేస్వామి, ధనుంజయ, పలువురు ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న ఎపిటిఎఫ్ నాయకులు

In the Court of the Prl. District Judge: Ananthapuramu
E.P.No.569/2022 in O.S.No.56/2016
Between:
P.Lakshmi Narayana Reddy ...Petitioner/D.Hr
And
E.Govinda Reddy S/o Chinna Kullayappa, R/at Narasanayanakunta Village, Anantapuramu Rural Mandal. ...Respondant/J.Dr

వేలం ప్రకటన
అర్జీదారుడు తన డిక్రీ మొత్తము రాబట్టుకొను నిమిత్తం ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని పై తెలిపిన కోర్టులో వేలమునకు తెచ్చియున్నారు. వేలంలో పాల్గొనదలచినవారు 27-02-2023 వ తేది ఉ॥10.30 గం॥లకు పై కోర్టులో హాజరై కోర్టు షరతులకు లోబడి వేలంలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు:
Property Situated within A.Narayanapuramu Village Polam and Panchayat within SRD of Anantapuramu Rural and RD of Anantapuramu.
Item No:1
Govt.Dry Sy.No.1-1, Extent A.C: 7-10 H.S. 2.875
Item No:2
Govt.Dry Sy.No.1-2, Extent A.C: 5-70 H.S. 2.310
Item No:3
Govt.Dry Sy.No.57-1, Extent A.C: 4-75 H.S. 1.924

Amina Value:	D.Hr Value:
Item No:1 Rs.1,45,00,000/-	Rs.22,00,000/-
Item No:2 Rs.1,10,00,000/-	Rs.21,00,000/-
Item No:3 Rs. 98,00,000/-	Rs.15,00,000/-

(By Order of the Court)
హెచ్.రామసుబ్రమణ్యం, అడ్వకేటు
అనంతపురం.

In the Court of the Hon'ble Prl. District Judge: Ananthapuramu
A.S.No.53/2022
Between:
P.Bala Yangamuni ...Appellant
And
P.Gopal and and others ...Respondants

Notice to Respondants 5,16,21,24,30,32
To,
R5: Sri J.Venkatalakshmi W/o J.Adinarayana, D.No.24/817, Siddaiah Gutta, Dharmavaram Town, Anantapur Dist.,
R16: Cheruku Narasamma W/o Sreeramulu, D.No.27/512, Durga Nagar, Dharmavaram Town, Anantapur Dist.,
R21: Chintha Sandhya Rani W/o Chintha Ramanjineyulu, D.No.17/398, Dharmavaram Town, Anantapur Dist.,
R24: V.Ramana S/o V.jayanna, D.No.28-1053, Lakshimi Nagar, Dharmavaram Town, Anantapur Dist.,
R30: Chintha Sandhya Rani W/o C.Ramanjineyulu, D.No.28-1053, Lakshimi Nagar, Dharmavaram Town, Anantapur Dist.,
R32: C.Bhaskara Reddy S/o Nallappa Reddy, D.No.28-1085-3-2, Lakshimi Nagar, Dharmavaram Town, Anantapur Dist.,

పై అప్పీలు దావాలో మీకు నోటీసులు ఎన్నిసార్లు పంపించినను అవి చేరలేదు. కావున మీరు 22-02-2023వ తేదిన ఉ॥10.30 గం॥లకు పై కోర్టు నందు మీరు స్వతహాగా గానీ లేక వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. అట్లు హాజరుకాని యెడల పై అప్పీలు దావా మీ పరోక్షముగా తీర్మానించెదరని తెలుపడమైనది.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
ఎ.వి.శివారెడ్డి, అడ్వకేటు
అనంతపురం.

మహారాజరాజశ్రీ అదనపు జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో: అనంతపురము.
O.S.No.398/2022
Between:
బోనం వెంకటరమణ ...వాది
మరియు
బోడపాటి ఆంజినేయులు (డైడ్) వై లీగల్ రెప్రజెంటేటివ్స్ బోడపాటి లక్ష్మిదేవి మరియొకరు ... ప్రతివాదులు

ప్రతివాదులకు నోటీసు
1) బోడపాటి లక్ష్మిదేవి, భర్త లేట్ బోడపాటి ఆంజినేయులు,
2) బోడపాటి సీతారాముడు, తండ్రి లేట్ బోడపాటి ఆంజినేయులు,
ఇద్దరి నివాసం ఇంటి నెం.1-956, టీచర్స్ కాలనీ, రుద్రంపేట బైపాస్, అనంతపురము పట్టణం.

ఇందుమూలముగా ప్రతివాదులైన మీకు తెలియజేయడమేమనగా, పై వాది మీపై తన బాకీ వసూలు నిమిత్తం పై కేసును దాఖలు చేసినారు. మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ చేరనందున, పై కేసును 20-02-2023వ తేదీకి వాయిదా వేసినారు. కావున మీరు సదరు తేదీనాడు ఉదయం 10.30 గంటలకు ఖుద్దునగానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనంతట పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును అని తెలియజేయబడును.
"కోర్టువారి ఉత్తర్వుల మేరకు"
వాయిదా:20-02-2023
బి.ఆనంద్‌కుమార్
వాదిపరం న్యాయవాది, అనంతపురము.

In the Court of the IIIrd Addl. Junior Civil Judge: Ananthapuramu
O.S.No.1479/2019
Between:
Andhra Pragathi Grameena Bank, rep. by its Branch Manager, Bukkarayasamudram Branch, Bukkarayasamudram Village & Mandal, Anantapuramu District. ...Plaintiff
And
1)Palagiri Varalakshmi
2)Ravulacheruvu Ramana Reddy ...Defendants

Notice to Ist and IInd Defendants
D1: Palagiri Varalakshmi W/o P.Venkataramana Reddy, R/o Chennampalli Village, Bukkarayasamudram Mandal, Anantapuramu District.
D2: Ravulacheruvu Ramana Reddy S/o R.Venkata Reddy, D.No.7/27, Korrapadu Village, Bukkarayasamudram Mandal, Anantapuramu District.

పై దావా నందు బ్యాంకుకు రావల్సిన బాకీ మొత్తమును రాబట్టుకొనుటకై ప్రతివాదుల పైన దావా దాఖలు చేసియున్నారు. కావున ప్రతివాదులు అయిన మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టు నందు తేది:02-03-2023 న హాజరు కావలయును. లేని యెడల మీ పరోక్షమున దావా తీరామనించుదరని తెల్పడమైనది.
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
కోర్టు వాయిదా: 02-03-2023.
B.Nagalingam
Advocate for Plaintiff
Anantapuramu, Cell:9440759948.

ఘనంగా స్పోర్ట్స్ మీట్

అనంతపురం : స్థానిక రుద్రంపేట బైపాస్ శ్రీచైతన్య పాఠశాల ఎటిపి-10 బ్రాంచిలో ప్రీ ప్రైమరీ స్పోర్ట్స్ మీట్ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎజిఎం సుబ్బారెడ్డి జెండా ఎగురవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు వివిధ రకాల క్రీడల గురించి వివరించడంలో భాగంగానే స్పోర్ట్స్ మీట్ నిర్వహించినట్లు తెలిపారు. అంతేగాకుండా క్రీడల ద్వారా విద్యార్థులకు మానసిక, శారీరక దారుఢ్యం లభిస్తుందన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లతోపాటు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీదేవి, డీన్ సతీష్, ప్రైమరీ ఇన్‌ఛార్జి సరిత, జోనల్ పిఇటి విజయ్‌కృష్ణ, పిఇటి శివప్రసాద్, డాన్స్ మాస్టర్ విష్ణు, డ్రాయింగ్ మాస్టర్ మధుకర్, ప్రీ ప్రైమరీ టీచర్లు శైలజ, ఝాన్సీ, ఉమాదేవి, చైతన్య, ఉపాధ్యాయుల బందం పాల్గొన్నారు.

విద్యార్థులతో శ్రీచైతన్య పాఠశాల సిబ్బంది

విడపనకల్ పిహెచ్‌సి తనిఖీ

ఉరవకొండ : విడపనకల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ, వ్యాధి నిరోధక టీకాల ఎక్స్టర్నల్ మానిటరింగ్ అధికారి ఎం.శ్రీనివాసులు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, రికార్డులు, వ్యాధి నిరోధక టీకాల సరఫరా తదితర విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ జైవి శ్రీధర్, హెల్త్ సూపర్‌వైజర్లు శర్మస్‌వలి, మునెమ్మ, నాగశంకర, సిహెచ్ఒ ప్రమీలాదేవి, ఎఎన్ఎం శ్రావణి, పర్యవేక్షకులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


రికార్డులు పరిశీలిస్తున్న మానిటరింగ్ అధికారి శ్రీనివాసులు

ఉచిత గుండె వైద్యశిబిరం

రాయదుర్గం : రాయదుర్గంలోని రాజీవ్‌గాంధీ కాలనీ వద్ద ఉన్న కింగ్ ఆఫ్ శాలెం క్రైస్ట్ చర్చి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత గుండె వైద్యచికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో అనంతపురంలోని కిమ్స్ సమీరా ఆసుపత్రికి చెందిన వైద్యులు శ్రీనివాసులు దదాదాపు 200 మంది రోగులకు వైద్యులు ఈసీజీ , 2డి ఎకో, బిపి, షుగర్ మొదలైన వైద్య పరీక్షించారు. అనంతరం అవసరమైన రోగులకు అనంతపురంలోని కిమ్స్ సవేరా ఆసుపత్రిలో మెరుగైన చికిత్సను అందించనున్నట్లు పాస్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి కమిటీ సభ్యులు గోపీచంద్, రాజశేఖర్, మురళీ, తదితరులు పాల్గొన్నారు.

చింత ఫలసాయానికి వేలంపాట

రాయదుర్గం : కళ్యాణదుర్గం డివిజనల్ పంచాయతీ అధికారి, పంచాయతీ విస్తరణ అధికారి ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని పల్లేపల్లి ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణలో మల్లాపురం గ్రామపంచాయతీ పరిధిలోని చింతచెట్ల ఫలసాయానికి వేలంపాట నిర్వహించారు. ఇందులో ఐదుగురు ధరావత్తు చెల్లించి వేలంపాటలో పాల్గొనగా రూ.11,000కు పల్లేపల్లికి చెందిన వెంకటేశులు హక్కులు దక్కించుకున్నారు.

పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి

అనంతపురం కలెక్టరేట్ : చట్టాలను చట్టంగా మార్చుకుని రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేస్తోందని మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆరోపించారు. బుధవారం టిడిపి నియోజకవర్గం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక్క అవకాశం అని చెబితే ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే నిండా ముంచారని ధ్వజమెత్తారు. ముఖ్యంగా సిఎం జగన్ పరిపాలన మరచి, ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారన్నారు. నీకు అవకాశం ఇచ్చినప్పుడు రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం అందరి భద్రత కోసం రాష్ట్రం సుభిక్షంగా ఉండటం కోసం అహర్నిశలు, శ్రమించాలన్నారు. అడపాదడపా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని దానితోనే పరిపాలన బ్రహ్మాండంగా జరుగుతోందని భావించడం సరైంది కాదన్నారు. మొత్తం పోలీసు వ్యవస్థను రాజకీయ ప్రయోజనాల కోసం సొంత అజెండా కోసం వినియోగించుకోవడం సరైంది కాదన్నారు. రాష్ట్రంలో అత్యాచారాలు జరుగుతున్న ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోలేదన్నారు. ఇటీవల తాడేపల్లి గూడెంలో రాణి అనే అంధ బాలికను కుక్కల రాజు అనే నేర ఆరోపణలు ఉన్న వ్యక్తి మానభంగం చేసి, హత్య చేస్తే ఏ విధమైన చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి హెరాయిన్, సరఫరా అవుతుంటే పోలీస్ వ్యవస్థ ఏం చేస్తోందని, మాదకద్రవ్యాల సరఫరాలో పెద్దల హస్తమున్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని తెలిపారు. వివేకానందరెడ్డి హత్య చేసిన నిందితులను శిక్షించాలని కోరారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ పాదయాత్రకు ప్రభుత్వం అడ్డంకులు సష్టించడం సరికాదన్నారు. అనంతరం జగనాసుర రక్త చరిత్ర పోస్టర్లను విడుదల చేశారు.

విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి

తాడిపత్రి రూరల్ : రూరల్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతిచెందాడు. మరో ప్రమాదంలో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రూరల్ పరిధి లోని కడప రోడ్డు గన్నెవారిపల్లి కాలనీలో గన్నెవారిపల్లి కాలనీకి చెందిన సాయిచైతన్య (18) సైకిల్ తొక్కుతుండగా ప్రమాదవశాత్తూ వెనుక నుంచి ట్రాక్టర్ కింద పడ్డాడు. దీంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. అలాగే కడప-తాడిపత్రి ప్రధాన రహదారిపై ఆడ్ జస్ట్ స్టీల్ ప్లాంట్ సమీపంలో మోటార్ సైకిల్ ఐచర్ వాహనం ఢీకొని రామసుబ్బయ్య తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన రామసుబ్బయ్యను స్థానికుల సాయంతో చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అనంతపురానికి తరలించినట్లు తెలిపారు. రూరల్ పోలీసులు కేసులు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు.

గొర్రెల వ్యాపారం పేరుతో రూ.30 లక్షలు టోకరా..

పుట్లూరు : మండలంలోని మడ్డిపల్లి గ్రామానికి చెందిన నారపరెడ్డి పొట్టేళ్ల వ్యాపారం చేస్తూ దాదాపు రూ.30లక్షలు ఎగ్గొట్టేందుకు సిద్ధమయ్యారని ఆరోపిస్తూ పలువురు బాధితులు బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ వెంకటప్రసాద్ తెలిపిన వివరాల మేరకు... మడ్డిపల్లికి చెందిన నారపరెడ్డి మండలంలోని చింతకుంట, కందికాపుల, నారాయనపల్లి, తురకవానిపల్లి, గరుగుచింతలపల్లి, పెద్దపప్పూరు మండలం ముచ్చుకోట గ్రామాల్లోని గొర్రెల కాపరుల నుంచి పొట్టేళ్లు, గొర్రెల కాపురుల నుంచి అప్పుకు కొనుగోలు చేసేవాడు. ఇందులో భాగంగా పలువురు కాపరుల నుంచి దాదాపు రూ.30లక్షలు విలువజేసే గొర్రెలను కొనుగోలు చేసి తప్పించుకుని తిరుగుతున్నాడని బాధితులు వాపోయారన్నారు. ఇంటి వద్దకు వెళ్తే తాళం వేసి ఉందని, సెల్‌ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉండటంతో దిక్కుతోచక బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

గుత్తి : అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం 10వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మాజీ సహాయ కార్యదర్శి వి.నిర్మల, మండల కార్యదర్శి ఎస్.మున్నీ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని బసినేపల్లి గ్రామ శివారులో చేపట్టిన ఉపాధి హామీ పనుల వద్దకు వెళ్లి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూలీలకు ఉపాధి చట్టం ఒక వరం లాంటిది అన్నారు. అలాంటి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలకు నెలలు తరబడి ఉపాధి బిల్లులను ఇవ్వలేదన్నారు. ఉపాధి హామీ పనుల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి ఈనెల18వ తేదీ వరకు కలకత్తాలోని హౌరా నగరంలో జరిగే అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ మహాసభలకు కార్మికుల తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఉచిత పశు వైద్యశిబిరం

నార్పల : మండల కేంద్రంలోని పశువైద్యశాలలో బుధవారం ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో 35 ఎదకు రాని, చూలు నిలవని పశువులను పరీక్షలు చేసి తగిన వైద్యం చేశారు. ఈ సందర్భంగా స్థానిక పశువైద్యాధికారి గోవిందరాజు మాట్లాడుతూ పశువిజ్ఞాన బడి ఏర్పాటు చసి ఏడాదికి ఒక దూడ ఎలా తీసుకోవాలనే విషయాన్ని వివరించారు. రైతులకు అవసరమైతే తమ వైద్యశాలలో వెయ్యి దూడల వీర్యం అందుబాటులో ఉందన్నారు. రూ.500తో ఎద సూదులు వేయనున్నట్లు తెలిపారు. కావున రైతులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో పశుగణాభివృద్ధి ఉపసంచాలకులు సుధాకర్, అనంతపురం ఉప సంచాలకులు డాక్టర్ రమేష్‌రెడ్డి, పశుగణాభివృద్ధి సంస్థ వినోద్‌కుమార్, డాక్టర్ రాధిక, సిబ్బంది చంద్రకళ, ధనలక్ష్మి, ఎహెచ్ఎలు సురేష్, కృష్ణవేణి, గోపాలమిత్రులు రాజారెడ్డి, కాటమయ్య, జయరాం, గురుప్రసాద్, ఔషధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

పసికందు వైద్యానికి ఆర్థికసాయం

పుట్లూరు : మండలంలోని జన చైతన్యనగర్ కాలనీకి చెందిన టిడిపి కార్యకర్త షేక్ మహబూబ్ బాషా కుమారుని వైద్యం కోసం నియోజకవర్గ టిడిపి నాయకులు గోవర్ధన్ రాజు, రోజా దంపతులు బుధవారం రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు పి.తూముచెర్ల బాబా ఫక్రుద్దీన్‌వలి మాట్లాడుతూ చిన్నారి వైద్యం కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకుని ఆర్థికసాయం అందించిన గోవర్ధన్ రాజు దంపతులకు ధన్యవాదాలు తెలిపారు.

అనారోగ్యంతో జర్నలిస్టు నాగన్న మృతి

ప్రజాశక్తి-ఉరవకొండ

ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం గూళ్యపాలెం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు, ప్రజాశక్తి మాజీ రిపోర్టరు నాగన్న (52) అనారోగ్యంతో మంగళవారం సాయంత్రం మరణించారు. ఆయన మృతికి సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్, ప్రజాశక్తి అనంతపురం ఎడిషన్ మేనేజర్ ఎన్.వేణుగోపాల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి క్రిష్ణమూర్తి, వజ్రకరూరు సిపిఎం మండల కార్యదర్శి విరూపాక్షి సంతాపం తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ మాట్లాడుతూ.. వజ్రకరూరు మండలంలో ప్రజాశక్తి విలేకరిగా నాగన్న సుదీర్ఘకాలం పనిచేశారన్నారు. వామపక్ష ఉద్యమానికి తోడ్పాటు అందించారని కొనియాడారు. ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ సుశీలమ్మ, పెన్నహోబిలం దేవాలయ కమిటీ ఛైర్మన్ అశోక్‌కుమార్, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు, జర్నలిస్టులు సంతాపం తెలిపారు.

ఆర్‌బికెల ద్వారా రబీ పంటల కొనుగోలు

ఆత్మకూరు : రైతు భరోసా కేంద్రాల ద్వారా రబీలో సాగు చేసిన పంటలను కొనుగోలు చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర ప్రసాద్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆర్‌బికెలో సహాయకులతో సమీక్ష నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీలో సాగు చేసిన పప్పుశెనగ పంటకు మద్దతు ధర ఇచ్చి ఆర్‌బికెల ద్వారా కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. కావున రైతులందరూ తప్పనిసరిగా ఆర్‌బికెల్లో ఏ పంట వేస్తున్నారో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. పప్పుశనగకు కనీస మద్దతు ధర క్వింటాకు రూ.5,335 నిర్ణయించినట్లు తెలిపారు. అయితే ఈ- పంట నమోదు, ఇకెవైసి చేయించుకున్న వారి పంటలను మాత్రమే కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. అంతేగాకుండా ఈ- పంట నమోదు, ఇకెవైసి చేయించుకుంటేనే ప్రభుత్వ పథకాలు కూడా వర్తిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఒలు విజయ్‌కుమార్, సుజిత, విఎఎ, విహెచ్ఎ, ఇఎస్ఎ, ఎంపిఇఒలు, రైతులు పాల్గొన్నారు.

Government of Andhra Pradesh
Insurance Medical Services Department
ADVERTISEMENT

Applications are invited for letting out private building for rent to E.S.I Dispensary, Ananthapuramu, a carpet area of 1600 Sq.ft. house/building is required preferably in ground floor to accommodate this office in main areas of Ananthapuramu with the space for vehicle parking (Car and Bikes) as per the rates prescribed by Go.Ms.No.37, Finance (FMU-TR&B) Department, Dated 07-03-2016, Govt. of Andhra Pradesh.

Further Interested parties may contact Dr. P. Parvathi, Incharge Medical Officer, E.S.I Dispensary, Ananthapuramu, Mobile No: 9949289214 for clarification.

Sd/-Incharge Medical Officer
E.S.I. Dispensary,
Ananthapuramu